


# మానవత

— మహర్షి.

(భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి "చిన్నకథ" జగత్ప్రసిద్ధం. అది అన్ని భాషల వారికీ చిన్నకథే. ఆ కథలో ఎన్నో, ఎన్నెన్నో భావార్థాలు, గూఢార్థాలు నిక్షిప్తమై వుంటాయి. వాటిని ఆస్వాదించి ఆనందించండి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్యోపన్యాసాల నుండి స్వీకరించి రచించిన ఆర్. సీతాలక్ష్మి గారి చిన్నకథ ఆధారముతో... మహర్షి.)

ఒకవాడు అబ్దుల్లా మసీదులో నిద్రపోతున్నాడు. అతనికి ఉన్నట్లుండి మెలకువ వచ్చింది. ఇద్దరు దేవదూతలు ఏదో మాట్లాడుకోవడం వినబడింది. వారిరువురు దేవునిచే ప్రేమింపబడే వారి గురించి మాట్లాడుకుంటున్నారు. ఒక దేవదూత "సికందరు పట్టణమున ఉన్న మహబూబ్ భగవదనుగ్రహమును పూర్తిగా అందుకొన్నాడు" అని అన్నాడు. కొంతసేపటికి దేవదూతలిద్దరు అదృశ్యులయ్యారు. అబ్దుల్లాకు భగవదనుగ్రహము పొందిన మహబూబ్‌ను ఎట్లయినను దర్శించి అతడే విధముగా భగవంతుని ప్రేమకు పాత్రుడైనాడని తెలుసుకొనవలెనన్న ఉత్సాహం కలిగింది. మరుదినమే సికందర్ పట్టణమునకు బయలుదేరాడు.

సికందర్ పట్టణమున మహబూబ్ గురించి అందరిని అడిగాడు. అతడొక చెప్పులు కుట్టేవాడని, నిరుపేద అని తెలుసుకున్నాడు. అతనిని కొంత పరిశీలించాలని అనుకున్నాడు ప్రతి రోజూ అతని చర్యలను రాకపోకలను గమనిస్తున్నాడు.

ఒకరోజు మహబూబ్ ఒక కుండనిండా పిండివంటలు చేయించి అవి అతని భార్యకిచ్చి ఆమె చిరకాల వాంఛ తీర్చాలని ఆరాటపడుతూ గబగబా ఇంటికి బయలుదేరాడు. మహబూబ్ ఎన్నో రోజులుగా ఆ వంటకమును తయారు చేయుటకు కావలసిన ధనమును కూడబెడుతున్నాడు. రోడ్డుమీద మహబూబ్ నడచి వెళుతున్నాడు. అతని వెనుకే కొంతదూరంలో అబ్దుల్లా అనుసరిస్తున్నాడు.

అంతలో రోడ్డు ప్రక్కన ఒక భిక్షగాడు ఆకలితో స్పృహతప్పి పడిపోయి వుండటం చూశాడు మహబూబ్. అతని హృదయం ద్రవించిపోయింది. అతనిని పైకి లేపి తనచేతిలో వున్న కుండను అందించాడు. ఆ భిక్షగాడు ఆనందంతో తినడం ప్రారంభించాడు. అబ్దుల్లా అంతా గమనిస్తూనే ఉన్నాడు. మహబూబ్ ఆనందం నిండుగా కనిపించింది. తృప్తిగా భిక్షుకుని చూచి నవ్వి తన దారిన వెళ్ళిపోయాడు. ఇతరుల ఆనందమే తన ఆనందం అనుకున్నాడు మహబూబ్. సర్వజీవ ప్రేమనే సర్వేశ్వర ప్రేమ అని తెలుసుకుని ఆ విధంగా ఆచరించి ఆనందమునందుకున్నాడు. అబ్దుల్లాకు మహబూబ్ ఏ విధంగా భగవంతుని ప్రేమకు పాత్రుడయినాడో తెలిసిపోయింది. తన భార్యకు ప్రీతితో తీసుకెళుతున్న వంటకమును ఒక భిక్షగానికిచ్చి వెళ్ళకుంటే ఎంత దయగల హృదయం అతనిది! ఎంత మానవత్వం అతనిలో వుండివుండాలి. అందుకనే దయగల హృదయమే దైవ మందిరం అన్నారు.



# బర్త్‌డే గ్రీటింగ్స్



పేరు: జి. ఉషానేత్ర, పుట్టినతేదీ: 30–7–91, తల్లిదండ్రులు: రత్న, మహేష్, చిరునామా: 3–7, వాణీనగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్– 42.

పేరు: మానస, పుట్టినతేదీ: 30–6–91, తల్లిదండ్రులు: ఉడుములరాము, నిర్మల, చిరునామా: ధర్మవరం, అనంతపురం జిల్లా.





పేరు: ఎం. మౌనిక, పుట్టిన తేదీ: 10–7–90, తల్లిదండ్రులు: శ్రీదేవి, మల్లయ్య, చిరునామా: సూర్యాపేట, నల్లగొండ జిల్లా.